

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
8 పేజీలు | శనివారం | నవంబర్ 11,2023 | www.navatelangana.com

ముగిసిన మొదటి ఘట్టం

- చివరి రోజు పెరిగిన నామినేషన్లు
- నాగర్ కర్నూల్‌లో 47 , గద్వాలలో 32
- వనపర్తి లో 29 , నారాయణపేటలో 19



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియలో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఇక మిగిలిన పరిశీలన, ఉపసంహరణ, ప్రచారం, ముగింపు ఎన్నికల ప్రక్రియ జరగాల్సి ఉంది. ప్రధానంగా కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ , బీ ఎస్ పీ, బీజేపీతోపాటు జనసేన స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు. చివరి రోజు సాయంకాలం3 గంటల వరకే నామినేషన్ల ఘట్టానికి సమయం ఉండగా అనేక మంది క్యూలో నిలబడ్డారు. అభ్యర్థులు మూడు గంటలలోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లిన వారికి సమయమిచ్చారు. అఫిడ వైట్లు ప్రపోజల్ చేసే వారి సమాచారం సమకూర్చడంలో నామినేషన్ల ప్రక్రయ ఆలస్యమైంది. నాగర్ కర్నూల్ లో మొత్తం 47 నామినేషన్లు రాగా కాంగ్రెస్ నుంచి కూచుకుల్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి , బీఆర్ ఎస్ నుంచి మర్రి జనార్ధన్ రెడ్డి, బీఎస్పీ నుంచి కొత్తపెల్లి కుమార్, జనసేన పార్టీ నుంచి లక్ష్మణ గౌడ్ ప్రధానంగా నామినేషన్ వేశారు. గద్వాల నుంచి మొత్తం 32 నామినేషన్లు వచ్చాయి. బీఆర్ ఎస్ నుంచి కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి సరిత తిరుపతయ్య బీజేపీ నుంచి బలిగెర శివారెడ్డి , ఫార్వర్డ్ బ్లాక్ నుంచి రంజిత్ కుమార్ నామినేషన్లు వేశారు. వనపర్తి నుంచి 29 నామినేషన్లు వేయగా బీ ఆర్ ఎస నుంచి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పెద్దమందడి ఎంపీపీ తూడి మెగా రెడ్డి బీఎస్పీ నుంచి చిన్న రాములు, బీజేపీ నుంచి అనుజ్ఞ రెడ్డి పోటీలో ఉన్నారు. నారాయణపేట నుంచి 19 మంది నామినేషన్ వేయగా కాంగ్రెస్ నుంచి చిట్టెం పర్ణిక రెడ్డి, బీఆర్ఎస్ నుంచి రాజేందర్ రెడ్డి , బీజేపీ నుంచి రతంగపాండు రెడ్డి బరిలో ఉంటున్నారు. ఇక స్వతంత్ర అభ్యర్థులతో పాటు మిగతా నియోజకవర్గాల అభ్యర్థులు సైతం బరిలో ఉంటున్నారు. మహబూబ్‌నగర్ లో 42 నామినేషన్లు రాగా బీఆర్ ఎస్ నుంచి విసురునోళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ,కాంగ్రెస్ నుంచి యెన్నం శ్రీనివాస్ రెడ్డి , బీజేపీ నుంచి మిథున్ రెడ్డి ,బీఎస్పీ నుంచి మహిళ స్వప్న పోటీ పడుతుండగా మిగతా వారంతా స్వతంత్ర అభ్యర్థులే.

ప్రచారానికి పదును పెట్టిన..

ప్రధాన పార్టీలు

- ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
- కుటుంబ సభ్యులంతా ప్రజల్లోకి
- నేటి నుంచి ప్రచార ఆర్భాటాలు షురూ
- ఉదయం 7 గంటల నుంచి రాత్రి దాకా ప్రజల్లోనే సంప్రదింపులు ఆపై పార్టీలోకి చేరికలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ప్రచారానికి పదులు పెడుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు అత్యధికంగా శుక్రవారం నామినేషన్లు వేశారు. ఇక ప్రచారంలోకి కుటుంబ సభ్యులు అక్క చెల్లెలు అందరూ పల్లెలకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి ఇంటి నుంచి బయలుదేరి రాత్రి 12 దాటిన గూడుకు చేరుకోవడం లేదు. పార్టీ ఎక్కడ బలహీనంగా ఉందో అసమతి ఎక్కడ కనిపిస్తుందో గుర్తించి సంప్రదింపులతో సమస్యలను సద్దుమణిజిల్లా చేస్తున్నారు. చివరికి కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించి గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ , బీఆర్ఎస్ , బీజేపీ, బీఎస్పీ పార్టీలు నామినేషన్లు పూర్తిచేసుకుని ప్రచారంలో అడుగు పెట్టారు. పార్టీల అభ్యర్థులు ప్రచారంలోకి కుటుంబ సభ్యులను దించుతున్నారు. ప్రధానంగా భార్యలు, చెల్లెళ్లు , తమ్ముళ్లు ప్రచారంలో క్షణం తీరిక లేకుండా ఉంటున్నారు. నాగర్ కర్నూల్‌లో మర్రి జనార్ధన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులంతా ప్రచారంలో ఉంటున్నారు. మరో వ్యక్తి కూచుకుల్ల రాజేష్ రెడ్డి భార్య తండ్రి దామోదర్ రెడ్డి ప్రచారంలో నిమగ్నమయ్యారు. అచ్చంపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు భార్య వంశీకృష్ణ భార్యలు పోటీ పడుతున్నారు. మహబూబ్‌నగర్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అతని తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ , కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి , కల్వకుర్తిలో బీ ఆర్ ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ,కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులంతా ప్రచారంలో నిమగ్నమయ్యారు.. 14 నియోజకవర్గాల పరిధిలోని అభ్యర్థులంతా తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపారు. టీలుగా ఏర్పడి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

ప్రచార పదనిసలు..

రాజకీయ నాయకులు వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఏ ఊరికి వెళ్లినా.. డీజే వాయింపులు పటాకుల మోతలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కుల సంఘాలను పిలిచి సమస్యలను తెలుసుకొని ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొదట మీ సమస్యలనే పరిష్కారం చేస్తానని హామీల వర్షం కురిపిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ , బీజేపీ, బీఎస్పీ , జనసేన పార్టీలు ప్రజలను కలిసి ఓట్లను ఆర్జిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలోకి మద్యం, డబ్బులు వచ్చి పడ్డాయి. నేటి నుంచి రాజకీయ నాయకుల ప్రచారాలు సమావేశాలు బహిరంగ సభలతో పల్లెలు మార్మోగ నున్నాయ్.



పారదర్శకంగా నిర్వహిద్దాం

- ఎన్నికల పరిశీలకులు రాజీవ్ మల్హోత్రా, సోమేశ్ మిశ్రా



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల పరిశీలకులుగా తాము వచ్చినట్లు పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఐ.డీ. ఓ.సీ. లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి తో కలిసి ముగ్గురు ఎన్నికల పరిశీలకులు మీడియా సమావేశం నిర్వహించి జిల్లా ప్రజలకు పత్రికముఖంగా భరోసా కల్పించారు. ముందుగా పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, ఐ.పీ.ఎస్ 2008 బ్యాచ్ మాట్లాడుతూ డీ. ఐ.జి స్థాయిలో లక్నో లో విధులు నిర్వహిస్తున్న తాను పోలీస్ అబ్జర్వర్‌గా వనపర్తి కి రావడం జరిగి ందన్నారు. గత ఎన్నికల్లో 81 శాతం పోలింగ్ జరిగిం దని ఈ సారి మరో 4 శాతం పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు నిర్భయంగా వచ్చి తన ఓటు తనకు నచ్చిన వ్యక్తికే వేసుకునే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.జనరల్ అబ్జర్వర్ గా నియమితులైన సోమేశ్ మిశ్రా ఐ. ఏ.ఎస్ 2013 బ్యాచ్ మధ్యప్రదేశ్ కేడర్ మాట్లాడుతూ సుహృద్భావ వాతావరణంలో నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్ ఐ.ఆర్.ఎస్. 2008 బ్యాచ్ మాట్లాడుతూ రోజురోజుకు ఎన్నికల వ్యయం విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల వరకు ఖర్చు చేసుకునే సదుపాయం ఎన్నికల కమిషన్ కల్పించిందని, ఈ వ్యయాన్ని లెక్కించి ఎన్నికల కమిషన్ కు పంపించేందుకు తాను కృషి చేయటం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో ఎన్నికల నిబంధనలు అమలు చేస్తూ జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముగ్గురు అబ్జర్వర్ లు తమ మొబా యిల్ నెంబర్లను ప్రకటిస్తూ తాము ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఒకవేళ ఆ సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళితే సాయంత్రం 4 నుం చి 5 గంటల వరకు ఐ.డీ. ఓ.సీ లో అందు బాటులో ఉంటామనీ, ప్రజలు, పత్రిక ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నస్వయంగా వచ్చి సంప్రదించాలని సూచించారు. ఫోన్ ద్వారా 24 గంటలు అందుబాటులో ఉంటామని నిర్భయంగా తమకు ఫోన్ సైతం చేయవచ్చని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా ఫోన్ నెంబర్ 8520012871, వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్ ఫోన్ నెంబర్ 8520012872., పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా ఫోన్ నెంబర్ 9026953688, పై నెంబర్లను ఎప్పుడైనా ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని మీడియా ప్రతినిధుల ద్వారా ప్రజలను కోరారు. ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారామ్ , మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు ..

బిజినేపల్లి : మండలంలోని వట్టెం గ్రామ శివారులోని దాబా సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సు, బైకును ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామస్వామి, నరసింహ అనే తండ్రి, కొడుకులు నాగర్‌కర్నూల్‌కు వెళ్తుండగా వట్టెం సమీపంలో వనపర్తి నుంచి హైదరాబాదుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం మొదట నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ ఎస్ఐ గోపాల్ నాయక్ తెలిపారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి.

నవతెలంగాణ- జడ్చర్ల



నామినేషన్ దాఖలు చేసిన జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి. జనంపల్లి అనిరుద్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయడానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. నామినేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుండి ఉదయం 11 గంటలకు బయలుదేరి 12:30గంటలకు నేతాజీ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు తీన్మార్ మల్లన్న హాజరవడం జరిగింది. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఈసారి లక్ష్మారెడ్డి ని కాకుండా అనిరుద్ రెడ్డి గారిని గెలిపించాలని కోరారు. అనంతరం అనిరుద్ రెడ్డి గారు రెండున్నర గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. అనిరుద్ రెడ్డి గారి నామినేషన్ సందర్భంగా జడ్చర్ల మొత్తం జనంతోనిండి అనిరుద్ రెడ్డి గారికి మద్దతు తెలిపారు. అనిరుద్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని వారు కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామానికి చెందిన మండ్ల చెన్నయ్య(34) ప్రమాదవశాత్తు మరణించారు.మృతికి సంతాపం తెలిపిన %దీక్ష్మా% పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, అభిమన్యు యువసేన మండల అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ నిలమ్మ, గ్రామ కో ఆప్షన్ మెంబెర్ అజీమోద్దీన్, వార్డుమెంబెర్ బత్తుల యాదయ్య, %దీక్ష్మా% పార్టీ గ్రామ అధ్యక్షులు యాదయ్య, యూత్ వింగ్ గ్రామ అధ్యక్షులు మీసాల రాజు, అభిమన్యు యువసేన నాయకులు శాంతయ్య, మంచాల మల్లేష్, ఎరుకలి యాదయ్య, కుమ్మరి రాజు, మంచాల రాజు,వీరస్వామి, చెన్నయ్య, నరేష్, కృష్ణ, సురేష్, శ్రీకాంత్, రామచంద్రయ్య, ఆంజనేయులు, చంటి, వెంకటయ్య, రమేష్, వెంకటేష్, %దీక్ష్మా% నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోష్ పెంచిన బీఆర్ఎస్

నవతెలంగాణ-గండీడ్



పరిగి నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని జిన్నారం, జిన్నారం తండా,చెలిమిల్ల గ్రామాల్లో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో కొప్పుల మహేశ్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.మేనిఫెస్టోలో ప్రజలకు అవసరమైన మరిన్ని సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తారని,ఇంటింటి ప్రచారంలో ప్రజలకు సూచించారు. చెలిమిల్ల గ్రామంలోని మహిళలను కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఉప్పరి గోపాల్,గ్రామ సర్పంచ్ కాజప్ప, మండల నాయకులు చెన్నారెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, కార్యకర్తలు చెన్నయ్య మాయా డిజిటల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్లో భారీగా మోసం

నవతెలంగాణ-బాలానగర్

ఈ చలికాలంలో చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని కొందరు డాక్టర్లు రోగులకు సూచనలు సలహాలు ఇస్తుంటారు. ఇక్కడ చాపల మార్కెట్లో కిలో చేపలు కొంటే 250 గ్రాములు తక్కువగా వస్తూ ఉంటుంది అన్ని మోసం పచ్చడబాటులతో చేపలను విక్రయిస్తుంటారు పెబ్బేర్ .కొత్తకోట. మక్తల్. కోస్గి .అలంపూర్ నుండి చేపలు తెచ్చి విక్రయిస్తుంటారు. ఇక్కడ ఎక్కువ బీహార్ .జార?ండ్ ప్రాంతాలకు చెందిన కార్మికులు గిరిజనులు కూడా ఎక్కువగా ఉంటారు. దీన్ని ఆసరాగా చేసుకొని నకిలీబాట్లతో చేపలను విక్రయిస్తారు తూనికల కొలతల అధికారులు వస్తుందని సమాచారం ఉంటే నకిలీ వాటిని తీసి అసలు బాట్లతో చేపలను విక్రయిస్తుంటారు తూనికల కొలతలు అధికారులు రాకపోతే వారి ఇష్టానుసారంగా చేపలను విక్రయిస్తుంటారు. కూరగాయల వ్యాపారులు చేపల వ్యాపారులు వారి ఇష్టానుసారముగా అమ్ముతూ కాలం గడుపుతున్నారు ఇప్పటికైనా తూనికల కొలతల అధికారులు నెలకు ఒకసారి వ్యాపార సంస్థలు చిల్లర వ్యాపారంలో దగ్గర తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు వాపోయారు.

రెండు పనులు కూడా చేయని వ్యక్తి ఓట్లు అడగవచ్చిండు

- అభివృద్ధి విఘాతకులను తరిమికొట్టండి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రెండున్నరేళ్లుగా బీజేపి ఎమ్మెల్యేగా పని చేసిన ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి అప్పుడు మహబూబ్ నగర్ లో కనీసం రెండు పనులు కూడా చేయలేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. 2014లో ఓడిపోయిన తర్వాత తిరిగి మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాత్రమే ప్రజల మధ్యకు కాంగ్రెస్ అభ్యర్థిగా వచ్చాడని తెలిపారు. 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతానికి చేసింది శూన్యం అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వార్డు నెం. 43 పరిధిలోని రామ్ నగర్ లో ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ కు స్థానికులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అడగకుండా అన్నీ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని మంత్రి కోరారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. 70 ఏళ్లుగా దేశాన్ని రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతాన్ని పేదరికంలో మగ్గేలా చేసిందని మంత్రి తెలిపారు. అధికారం ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయ్యాలన్నారు. అభివృద్ధి విఘాతకులైన కాంగ్రెస్ , బిజెపి నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పి చంద్రశేఖర్,



మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, జేపీఎన్సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్, పార్టీ వార్డు అధ్యక్షుడు శరత్ రెడ్డి, తదితరులున్నారు.

ధర్మానికి అధర్మానికి జరుగుతున్న ఎన్నికలు

- భారీ ర్యాలీతో నామినేషన్ యెన్నం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ధర్మానికి అధర్మానికి జరుగుతున్న ఎన్నికలు ఇవి, నమ్మించి మోసం చేయడమే వారి పని, ఆ బాధ ఎలా ఉంటుందో భరించిన వాడికి తెలుస్తుంది. ఇక భయం గుప్పెట్లో బ్రతకాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్ పార్టీ మొత్తం మీకు సంపూర్ణంగా మద్దతు గా నిలుస్తుందని నేను హామీ ఇస్తున్నాను అని అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు , నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు , వారి ఇంటి నుంచి బయలుదేరినారు. అశేష ప్రజానీకం తరలి రాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వెంట నడవగా , రోడ్డు పొడవునా యువత బైక్ లతో ర్యాలీ చేయగా , ప్రచార రథం పైనుంచి పట్టణ ప్రజలకు చిరు దరహాసం తో అభివాదం చేస్తూ, తెలంగాణ చౌరస్తా వద్ద కు చేరుకున్నారు. ఉదయం 10.30 ని.లకు ప్రారంభమైన ఊరేగింపు మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగింది. అనంతరం తెలంగాణ చౌరస్తా వద్ద అశేష ప్రజానికాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విజయ శంఖారావం పూరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు పాలమూరు ప్రజలు భయం గుప్పెట్లో బ్రతికింది ఇక చాలు. చీకట్లో ఇన్నాళ్లు మగ్గిపోతున్న మీ బ్రతుకులలో వెలుగు నింపాల్సిన సమయం ఆసన్నమైంది, అందుకే నేను నా అక్క చెల్లెళ్లలను అన్న తమ్ముళ్ళ ను, యువతను అడుగుతున్న కాంగ్రెస్ పార్టీ కి మీరందరూ సహకరించి ఓటు వేయండి.

ఆత్మగౌరవ నినాదం తో తెచ్చుకున్న తెలంగాణ నేడు ఆత్మ వంచనకు గురి అవుతుంది. ఎన్నో సంవత్సరాలు ఉద్యమాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ ఇందుకోసమేనా అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగాలు లేవు, ఉపాధి అవకాశాలు లేవు, అభివృద్ధి లేదు మరి దేని కోసం తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం అని ఆయన ప్రశ్నించారు. మార్పు కోసం , మన బిడ్డల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ని మనం తప్పకుండా కాపాడుకొని, ఈ నెల 30 నా జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ అధికంగా మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అభివృద్ధి మీద మహబూబ్ నగర్ అంతా అరాచకమే జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు



ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వసంత జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు బెక్కరి అనిత మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీమతి రాధ అమర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పి వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు యం సురేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్ర, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారాలతో మభ్యపెట్టడం అలవాటైంది

- అబద్దాలతో ముంచెత్తడానికి ముందుకు
- తిప్పికొట్టాలన్నా..జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ - మదనాపురం

గ్లోబల్ ప్రచారాలతో కాంగ్రెస్ మభ్యపెడుతూ ప్రజలను మభ్యపెడుతుందని జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.మదనాపురం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఆయా గ్రామాల కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. అధికారం కోసం ఆరాట పడుతున్న కాంగ్రెస్ నాయకులు ఉన్న దానికంటే ఉపన్యాసాలు ఎక్కువయ్యాయన్నారు. సిఎం కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదని అలాంటప్పుడు ప్రజలు ఎన్నో ఇబ్బందులూ ఎదుర్కోవాల్సి వచ్చేదన్నారు.ప్రత్యేక రాష్ట్ర తరువాత కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అలాంటివి దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్, రైతు బంధు, రైతు భీమా,సిఎంఆర్ఎఫ్,ఎల్ఓసిలు, మిషన్ భగీరథ వంటి పథకాలే కాకుండా గ్రామాల అబివృద్ధికి,ప్రజా సంక్షేమానికి నిధులను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దని అన్నారు.పథకాలను అందించడంలో ప్రజల అభిమానిగా పేరొందిన దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందరి శ్రేయస్సు వల్లే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు.పూర్తి స్థాయిలో అభివృద్ధి కావాలంటే మూడోసారి ముచ్చటగా ప్రజలందరూ దీవెనలు కురిపించాలని కొరారు. ప్రచారంలో మేనిఫెస్టో పథకాల వివరాలు,లబ్ధి పొందిన అంశాలపై ప్రజలకు వివరించాలని కోరారు.అదేవిదంగా నేడు మండలములో మధ్యాహ్నం తరువాత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారని సూచించారు. అదిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి,జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, మార్కేట్ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, సర్పంచ్ రామ్ నారాయణ, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవ తెలంగాణ -ఆత్మకూరు; అమరచింత పట్టణనికి చెందిన పలువురు శుక్రవారం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభ్యర్థి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీలోకి సాదరంగా స్వాగతించడం జరిగింది .ఈ కార్యక్రమంలో చేరిన వారిలో రవికాంత్, అంజి గౌడ్, చిన్న రాజుగౌడ్, చికెన్ శ్రీను ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, అయుబ్ ఖాన్, విష్ణు, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
శనివారం | నవంబర్ 11,2023 | www.navatelangana.com

చెక్ పోస్టుల తనిఖీ చేసిన రాష్ట్ర డీఐజీ



క్రిష్ణా : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా డీఐజీ ధ్రువ చెక్పోస్టులను పరిశీ లించారు. శుక్రవారం క్రిష్ణ మండలంలోని తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులను పరిశీ లించారు. అక్కడ పోలీసులు, కేంద్ర సాయుధ బల గాలు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు ఏ విధంగా విధులు నిర్వర్తిస్తున్నారు. వాహనాల తనిఖీలు ఏ విధంగా చేస్తున్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అని అడిగి తెలుసుకొని వాహనాల తనిఖీ రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం మక్తల్ లోని ఈవీఎం స్ట్రాంగ్ రూం దగ్గర గల పోలీసు భద్రతను పరిశీలించారు. డీఐజీ తనిఖీ సమయంలో సీఐ రామ్‌లాల్, ఎస్సై విజయ్ భాస్కర్ ఉన్నారు.

తండ్రి కోసం తనయుడి ప్రచారం



ఊట్కూర్ : మండలంలోని మల్లేపల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ తనయుడు చాణిక్యరెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు మక్తల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటకీ చేరుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ముందు గా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాగ్రత్తగా దీపావళి జరుపుకుందాం

– హరిత దీపావళి ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

కోస్గి : దీపావళి పటాకులు కాల్చే సమయంలో సరైన జాగ్రత్తలు పాటిస్తూ పండుగ వేడుకలు జరుపుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం మండలంలోని ముశ్రీపా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో సురక్షిత హరిత దీపావళి. అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎర్త్ క్లబ్ సమన్వయ కర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ ఏటా దీపావళి సమయంలో ఎన్నో రకాల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేస్తూ ఎంతో మంది చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు.ఎన్నో అగ్నిప్రమాదాలు సైతం చోటు చేసు కొని ఆస్తినష్టం, ప్రాణనష్టం కూడా చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద వారి సమక్షంలో తగిన జాగ్రత్తలు తీసుకొని పరిమితంగా పటా కులు కాల్చడం ఎంతో సురక్షితమని సూచించారు. పశువులు, కుక్క లు వంటి జంతువుల తోకలకు సీమ టపాకాయలు కట్టి అంటించడం వంటివి చేయకూడదని సూచించారు. అనంతరం పటాకులు కాల్చే సమయంలో, దీపాలు వెలిగించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. వివిధ పర్యావరణ హిత హరిత పటాకులను వారికి పరిచయం చేశారు. కార్యక్రములో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖో ఖో పోటీలకు ఎంపిక

నారాయణపేటటౌన్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 33 వ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌కు చెందిన అర్చన 8 వ తరగతి విద్యార్థిని ఎంపికైంది. ఈ విద్యార్థిని మెదక్ జిల్లా తుప్రాన్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొం టుందని పీఈటీ కృష్ణవేణి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికకావడం పట్ల విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకప్ప, పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, శోభారాణి, విజయకుమార్, మధుసూదన్ రావు, హెచ్ బాను ప్రకాష్, శిరీష, లక్ష్మణ్ ,నిర్మల , సురేఖ, మాణిక్యప్ప పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ధన్వాడ : ఈ నెల 10 నుంచి 12 వరకు మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో జరిగే 67వ అంతర్ జిల్లా పాఠశాల అండర్ -19 హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపున పాల్గొనేందుకు కొండాపూర్ గిరిజన గురుకులంలో ఎంపీసీ సెకండియర్ చదువుతున్న అజయ్ ఎంపికయ్యారు. విద్యార్థి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు , నాగమణి కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ , పీఈటీ సుగుణాకర్, హౌస్ మాస్టర్ సంతోష్, ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

జోగులాంబ గద్వాల : శాసనసభ ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్ రూం లు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ పరిశీలకులు డీ ఐజీ అనుపం శర్మ

ఈ నెల 30 న జరుగబోయే శాసన సభ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూం లు, కౌంటింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన గద్వాల్ మండలం గోనుపాడు గ్రామం వద్ద ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను పోలీస్ పరిశీలకులు డీఐజీ అనుపం శర్మ , ఎస్పీ రితిరాజ్ తో కలసి పరిశీ లించారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను, అనువైన వసతులను ఏర్పాటును , కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు.పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ గారు తెలియజేశారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ గదులను పరిశీలించి, ఆయా గదుల్లో చేపడుతున్న అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి కళాశాలలో ఏర్పాటు చేస్తున్న అవసరమైన చోట సీసీ కెమెరాలు, లైటింగ్, ఫాన్స్ , బ్యారీకేడ్లు, పార్కింగ్ వసతులు , ఇతర సౌకర్యాల గురించి ఎస్పీ పరిశీలకులకు వివరించారు . కౌంటింగ్ కేంద్రాలలో, స్ట్రాంగ్ రూంల దగ్గర ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని, అవసరమైన చోట తక్షణమే



మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అద నపు కలెక్టరు సీహెచ్ శ్రీనివాసులు, గద్వాల్ సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రత్యేక పూజలు



ధరూర్ : ధరూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు డీఆర్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ధరూర్ మండలం బీఆర్ఎస్ అధ్య క్షుడు గద్వాల నియోజకవర్గం శాసనసభ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విజయం వరించి అం తా మంచి జరగాలని ధరూర్ మండల కేంద్రం లోని శివాలయం, చర్చిలో బీఆర్ఎస్ నాయకులు , యువ నాయకులు , కార్యకర్తలు గ్రామంలోని దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దౌలన్న, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సుజాత విజయసింహారెడ్డి, వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి, చిరు, రవి,రజక సంఘం అధ్యక్షుడు రవి,దేవదాసు, రాములు, గవ్వల, పరుశురాముడు, శ్రీరాములు, రవి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన్ రిపబ్లికన్ సోషలిస్ట్ అభ్యర్థిగా హనుమంతు

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలోని రావులపల్లి గ్రామా నికి చెందిన హనుమంతు శుక్రవారం ఇండి పెండెంట్ అభ్యర్థిగా బహుజన రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. హనుమంతు అనే వ్యక్తి గత 20 ఏళ్ల కాలం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండెంట్ పోటీ చేస్తూనే ఉన్నారు తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. ఈసారి ఎంత మెజార్టీ వస్తుందో విధి చూడాలని గ్రామస్తులు ఓటర్ మహనీయులు తెలిపారు. ఆయన వెంబడి నత్తి వెంకటన్న ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక



ధరూర్ : గద్వాల పట్టణంలోని సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో కుర్తిర్వాల్ చెరువు, కొండాపురం, 9వ వార్డ్,రేకులపల్లి, ఎల్కూర్, అమరావాయి,పెంచికలపాడు, రాయపురం గ్రామాల నుంచి బారీ ఎత్తున 500 మంది బీఆర్ఎస్ , బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పథకాలు నిరుపేద ప్రజలకు సంక్షేమం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల లక్ష్మీదేవమ్మ,గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,నల్లారెడ్డి, మజీద్, మేడం రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, గంజిపేట్ తిమ్మన్న, మాచర్ల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమం కోరేవారికి మద్దతు

- రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్



క్రిష్ణా : దివ్యాంగుల సంక్షేమ కోరే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తంగడిగి గ్రామంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సమస్యల పరిష్కారం సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ వికలాంగులకు విద్యా, వైద్య, ఉద్యోగంలో ఐదు శాతం రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చేయాలని వారికి అన్ని సంక్షేమ పథకాలలో ప్రత్యేక వాటా కల్పించాలని, ఇప్పుడున్న పార్టీలు దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రత్యేక మేనిఫెస్టను తయారుచేయాలని, ఇండ్లు లేని వికలాంగులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోరేవారికి వికలాంగుల మద్దతు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల అధ్యక్షులు షేక్ మౌలాలీ, చెట్టి ఆనంద్, ఖాసీం పాల్గొన్నారు.

వికలాంగులను మినహాయించాలి : టీడీఎఫ్

నారాయణపేట టౌన్ : నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల విధుల నుంచి వికలాంగులకు, గర్భిణులు, పాలిచ్చే తల్లులఉపాధ్యాయినీలకు మినహాయింపు ఇవ్వాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నారాయణ పేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ తేదీ 4 నవంబర్ 2023న జీవో జారీ చేశారని, ఆ జీవోను పేట జిల్లా విద్యాశాఖ అధికారి అమలు పరచడం లేదని, ఆ యొక్క జీవోను జిల్లా విద్యాశాఖ అధికారి అమలు పరచాలని డీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నికల విధుల నుంచి వికలాంగులు, గర్భిణులకు, పాలిచ్చేతల్లులకు మినహింపు ఇవ్వవలసిందిగా డీటీఎఫ్ నారాయణ పేట జిల్లా కమిటీ తరఫున కోరారు.

మతిస్థిమితం లేని మహిళా మృతి

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు గల షెడ్యూల్లో శుక్రవారం గుర్తుతెలియని మహిళ (45) మృతి చెందింది. ఈ విషయం ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెలుపు, నీలం కలరు చీర గల మహిళ ఎలా చనిపోయిన విషయం తెలియాల్సి ఉంది. మహిళ చేతులకు, కాళ్ళకు పచ్చ బోట్లు వున్నాయి. ఎవరికైనా మహిళ సమాచారం తెలిస్తే వెంటనే నారాయణపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పేట సీఐ 8712670383, ఎస్ఐ 8172670404 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ

అభివృద్ధి చేసే నాయకుడిని.. మరోసారి ఆశీర్వదించండి

- మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష రెడ్డి
- మల్కాపూర్ , మిల్కిమియాన్ పల్లి గ్రామాల్లో
- బీఆర్ ఎస్ ఎన్నికల ఇంటింటి ప్రచారం



వనపర్తి : రేపటి తరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్న నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని మంత్రి కుమార్తె డాక్టర్ ప్రత్యూష రెడ్డి అన్నారు. శుక్రవారం ఖిల్లా ఘనపురం మండలం మల్కాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ మానెమ్మ, సాయంత్రం మిల్కిమియాన్ పల్లి తండాలో నాయకులతో కలిసి ఆమె వేరువేరుగా ఇంటింటి ప్రచార కార్యక్రమంను నిర్వహించి కారు గుర్తు కు ఓటు వేయాలని మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ ఎస్ కు ప్రజల మంచి స్పందనవస్తుందన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వారు మరువ లేదని, ప్రజలు సంతోషంగా ఉన్నారని , ఈ సారి కూడా కారు గుర్తుకే ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య జెడ్పీటీసీ సామ్య నాయక్ స్థానిక సర్పంచ్ మానెమ్మ రవి రాములు, పురేందర్ రెడ్డి, రజక సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ వార్డు సభ్యులు నాగన్న సునీత రాములు తులసి చిన్న ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో చివరి రోజు.. పదిహేను నామినేషన్లు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు



వనపర్తి : వనపర్తిలో చివరి రోజు పదిహేను నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు తెలిపారు. బుద్దారం గ్రామం గోపాల్ పేట్ మండలం వనపర్తి జిల్లాకు చెందిన మాండ్ల మైబూస్ తండ్రి మాండ్ల బాలయ్య 50 సంవత్సరాలు వయస్సు గల అభ్యర్థి బీ ఎస్ పీ తరపున ఒక సెట్, సాయినగర్ కలని, వనపర్తి పట్టణం వనపర్తి జిల్లా కు చెందిన మునిపల్లి రాజనీకాంత్ తండ్రీ ఎం. కొండయ్య (38) అభ్యర్థి ఇండిపెండెంట్‌గా ఒక సెట్ దాఖలు చేశారు. రామ్‌నగర్ కాలనీ, వనపర్తి పట్టణం, వనపర్తి జిల్లా కు చెందిన టీ.దయానంద్ తండ్రి టీ. వెదకుమార్(29) అభ్యర్థి ఇండిపెండెంట్ గా ఒక సెట్, వల్లబ్ నగర్ వనపర్తి పట్టణం, వనపర్తి జిల్లాకు చెందిన నిరంజన్ రెడ్డి సింగిరెడ్డి తండ్రీ ఎస్.రామ్ రెడ్డి (65) అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రపోజర్ గులాం ఖాదర్ నల్గొవ సెట్ దాఖలు చేసినట్లు తెలిపారు. మున్నానూరు గ్రామం గోపాల్ పేట్ మండలం వనపర్తి జిల్లాకు చెందిన దండి విజయుడు తండ్రి హరి రాములు (46) అభ్యర్థి ఘన సురక్షా పార్టీ తరపున ఒక సెట్, మంగంపల్లి గ్రామం పెద్దమండడి మండలం వనపర్తి జిల్లా కు చెందిన మెగా రెడ్డి తండ్రి టీ. సాయి రెడ్డి (51)కాంగ్రెస్ పార్టీ తరపున ప్రపోజర్ రహీం రెండవ సెట్, దేవాపూర్ గ్రామం కాసిపేట్ మండలం మంచిర్యాల జిల్లాకు చెందిన గొంది వెంకటరమణ తండ్రి గొంది బుచ్చన్న (47) ఇండిపెండెంట్గా మూడవ సెట్, ఎదుల గ్రామం, గోపాల్ పేట్ మండలం వనపర్తి జిల్లా కు చెందిన వి. రామకృష్ణ తండ్రీ వి. బాలస్వామి (26) డీఎస్పీ పార్టీ తరపున ఒక సెట్, చెన్నారం గ్రామం రేవల్లి మండలం వనపర్తి జిల్లా కు చెందిన బంకల ఎల్లయ్య తండ్రీ బీ. చిన్న మల్లయ్య (40) డీఎస్పీ పార్టీ తరపున మూడవ సెట్, సాయి నగర్ కలని వనపర్తి పట్టణం వనపర్తి జిల్లా కు చెందిన రుక్మంగధర్ నీలం తండ్రీ ఎన్. మన్యం (38) ఇండిపెండెంట్గా ఒక సెట్, కేడిఆర్ నగర్ వనపర్తి పట్టణం వనపర్తి జిల్లాకు చెందిన అనుజ్ఞ రెడ్డి బుజాల తండ్రీ వెంగల్ రెడ్డి (38)బీజేపీ తరపున ఒక సెట్, మంగంపల్లి గ్రామం పెద్దమండడి మండలం వనపర్తి జిల్లా కు చెందిన మెగారెడ్డి తుడి తండ్రీ టి. సాయి రెడ్డి (51) కాంగ్రెస్ పార్టీ తరపున మూడవ సెట్, హనుమాన్ టెకిడి, వనపర్తి పట్టణం వనపర్తి జిల్లా కు చెందిన పూరి సురేష్ తండ్రీ పూరి విజయరామయ్య(53) సంవత్సరాల వయస్సు గల అభ్యర్థి ఇండిపెండెంట్ గా రెండవ, మూడవ సెట్, ఈర్లతండా గ్రామం ఘనపూర్ మండలం వనపర్తి జిల్లా కుచెందిన కే. రాములు తండ్రి కే. హర్యా (31) ఇండిపెండెంట్‌గా ఒక సెట్, బుద్దారం గ్రామం గోపాల్ పేట్ మండలం వనపర్తి జిల్లాకు చెందిన మాండ్ల మైబూస్ తండ్రి మాండ్ల బాలయ్య (50)బీఎస్పీ తరపున మూడవ సెట్, బండారు నగర్ వనపర్తి పట్టణం వనపర్తి జిల్లాకు చెందిన నాగనమోని చెన్న రాములు తండ్రీ ఎన్. వెంకట స్వామి (58) బీఎస్పీ పార్టీ తరపున రెండు సెట్లు, ఒక సెట్ ఇండిపెండెంట్ గా, ఓల్డ్ బజార్ వనపర్తి పట్టణం వనపర్తి జిల్లాకు చెందిన దుప్పలి నారాయణ తండ్రి దుప్పలి చెంద్రయ్య (51) బీజేపీ తరపున ఒక సెట్, ఇండిపెండెంట్ తరపున ఒక సెట్ నామినేషన్ వేశారు. ఎనిమిదవ రోజు శుక్రవారం పదిహేను నామినేషన్లు వనపర్తి నియోజకవర్గం నుంచి దాఖలు చేసినట్లు తెలిపారు.





కొల్లాపూర్‌లో గెలుపెవరిదో.. ?



కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం

- బరిలోఉన్న ఇద్దరు ఒకే పార్టీలో పనిచేశారు
- 2023లో గుర్తులు మారాయి...
- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు
- బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంగా 1952లో ఏర్పడింది. ఈ నియోజకవర్గాన్ని 5 మండలాలతో కలిపి ఏర్పాటు 1కొల్లాపూర్ 2 పెద్దకొత్తపల్లి 3కోడేరు 4వీపనగండ్ల 5 పాన్గల్ మండలాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్త మండలాలను ఏర్పాటు చేయడంతో వీపనగండ్ల మండలంలో చిన్నంబావి, కొల్లాపూర్ మండలంలో పెంట్లవెల్లి కొత్త మండలాలుగా ఏర్పడ్డాయి. ఈ వీపనగండ్ల మండలం వనపర్తి పరిధిలోకి పోతుంది. పెంట్లవెల్లి మండలం కొల్లాపూర్ పరిధిలోకి వస్తుంది. నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఈ మండలాలు కొల్లాపూర్ అసెంబ్లీ కే చెందుతాయి. కొల్లాపూర్ నియోజక వర్గంలో 45 గిరిజన తండాలు, 20 చెంచుపెంటలు, మొదట 93 గ్రామపంచాయతీలు ఉండేవి. వాటిని పెంచారు.. అల్లాపూర్ 167 గ్రామాలు ఉన్నాయి. దీంతోపాటు కొల్లాపూర్ కూడా నగర పంచాయతీగా రూపం దాల్చింది. 1952 నుంచి 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నాలుగుసార్లు గెలుపొంది రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేశారు. కొత్త వెంకటేశ్వరరావు3 పర్యాయాలు గెలుపొందారు. కే రంగదాస్ 2 పర్యాయాలు గెలుపొందారు. అనంత రామచంద్రారెడ్డి 1 పర్యాయం, బెక్కం నరసింహారెడ్డి 1 పర్యాయం, కటికనేని మధుసూదన్ రావు ఒక పర్యాయం, కొత్త రామచంద్రరావు ఒక పర్యాయం, బిరం హర్షవర్ధన్ 1 పర్యాయం గెలుపొందారు. 1952 పూర్వం నుంచి కూడా కొల్లాపూర్ నియోజక వర్గంలో వామపక్షాలకు మంచి పట్టు ఉంది. నైజాంకు వ్యతిరేకంగా పోరాటాలు, కార్మిక కర్షక వర్గాల పక్షాన నేటికీ నిరంతరం పోరాటాలు చేస్తున్నారు. కాగా భూ పంపిణీ విషయంలో కొల్లాపూర్ కు చెందిన వామపక్ష నేతలు తమ సొంత భూములను పెంచిన చరిత్ర వామపక్ష నేతలకు ఉంది.

అందుకే మొదటిసారి గెలుపొందిన వ్యక్తి



రామచంద్రారెడ్డి పిడిఎఫ్

అభ్యర్థి గా పోటీ చేసి పిలిచారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పర్యాయాలు సీపీఐ అభ్యర్థిగా రాష్ట్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి కూడా పోటీ చేసి అతి తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. వామపక్షాలు ఎప్పుడూ కూడా డబ్బుకు ప్రమేయం లేకుండా ప్రజల పక్షాన నిలవడం వల్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో డబ్బు మద్యం ఓటర్లను ప్రభావితం చేయడంలో చేయడంతో తక్కిన వ్యక్తులు గెలుపొందారు. ఏది ఏమైనా ఇక్కడి నిలబడే వ్యక్తులకు ఓటమి, గెలుపుల, వామపక్ష పార్టీలే నిర్ణయిస్తాయి అనేది మాత్రం నిజం. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్యనే హొరాహోరి పోటీ ఉంటుంది. బీజేపీ గాని, బీఎస్పీ గాని, ఇతరులు గాని గెలిచే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. చివరకు డిపాజిట్లు కూడా దక్కవని విశ్లేషకులు చెప్తున్నారు. ఓటర్ల సంఖ్య 2 లక్షల 29 వేల 39 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు లక్ష 16 వేల 979 మంది, మహిళలు 1 లక్ష 12, 420 మంది ఓటర్లుగా ఉన్నారు . 2003లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు మధ్య బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి మధ్య హోరాహోరీ పోటీ ఉంటుంది. వివరాల్లోకి వెళితే బీరం హర్షవర్ధన్ రెడ్డి 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడి కొన్ని వాగ్దానాలు చేశారు. వాటిలో శ్రీశైలం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలకు 93 జీవో ప్రకారం నష్టపరిహారంతో పాటు వారికి స్థలాలను కేటాయించాలని, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని ఉంది. అలాగే మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు, తాగునీరు అందించేందుకు ఎల్లూరు గ్రామ సమీపంలో మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూడా ఇక్కడి రైతులు తమ భూములను చాలామంది కే ఎల్ ఐ నిర్మాణానికి తమ భూములను కోల్పోయారు. నష్టపరిహారం ఇవ్వలేదని, వీరందరికీ నష్టపరిహారం చెల్లించే వరకు ప్రాజెక్టు పనులు ఆపాలని బిరం హర్షవర్ధన్ రెడ్డి హైకోర్టులో స్టే వేశారు. తమకు నష్టపరిహారం ఇంటికో ఉద్యోగం ఇంటి స్థానాలు వస్తాయని చాలామంది ఆశపడ్డారు. కానీ కాంగ్రెస్ పార్టీలో గెలిచి3 నెలలకే కొల్లాపూర్ అభివృద్ధి అంటూ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం అనంతరం కొల్లాపూర్ అభివృద్ధి కోసం. సోమశిల సిద్దేశ్వరం ప్రాజెక్ట్, మామిడిపండ్ల స్టోరేజీ కోసం స్థల సేకరణ, గ్రామాలలో పట్టణంలో సిసి రోడ్లు వంటి పలు పథకాలను తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు పోయారు. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు సంక్షేమ పథకాలు వస్తాయని ఆయన నమ్ముతున్నారు. కానీ శ్రీశైలం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల ప్రజలకు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తాను కోర్టులో స్టేను విరమించుకున్నాడని, సింగోటంలో నిర్మించిన బ్రిడ్జికి కోట్లలో డబ్బులు తీసుకొని అమ్ముడుపోయారని ఆ ప్రాంతవాసులు అంటున్నారు. ఇకపోతే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హయాంలోనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మంజూరైందని, దాన్ని కూడా పూర్తి చేయించాలని కాలువ ద్వారా నీటిని నెల్లూరు రిజర్వాయర్, సింగోటం చెరువు, జొన్నల బొగుడ రిజర్వాయర్, గుడిపల్లి రిజర్వాయర్ ద్వారా అప్పటికే సాగునీరు అందించాలని, తాగునీటి కోసం కూడా తన హయాంలోనే పనులు ప్రారంభమయ్యాయి. కొల్లాపూర్ రోడ్డు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశానని, ప్రతి మండలానికి జూనియర్ కళాశాల, పంచాయతీ భవనాలను, యువకులు ఆడుకునేందుకు చెడియాలకు, సీసీ రోడ్ల నిర్మాణం కోస మే కాక పలు అభివృద్ధి పనులకు రూర్బన్ స్కీం కింద పనులు మంజూరు చేయించి శంకుస్థాపనలు చేశానని, వాటిని నేటికీ వాడుకోవడంలో ప్రభుత్వం, ఎమ్మెల్యే విఫలం అయిందని ఆయన విమర్శిస్తున్నారు. దీనికి తోడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు తన గెలుపునకు ఎంతో సహకరిస్తాయని ఆయన ధీమాగా ఉన్నారు. ఇకపోతే మూడో వ్యక్తి అయినా బీజేపీ అభ్యర్థి ఎ లేని సుధాకర్ రావు కూడా తీవ్రంగా గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు. ఉదయం ఓ కండువా సాయంత్రం ఓ కండువా.. దిక్కుతోచని స్థితిలో అభ్యర్థులు. గత ఎన్నికల్లో లాగా ప్రజా ప్రతినిధులు గాని, ఓటర్లు గాని స్థిమితంగా లేరని వారు ఎవరికీ ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారని, ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు, ప్రజా ప్రతినిధులు, పుటకో కండువా కప్పు కొని పార్టీలు మారడం జరుగుతుందని చూసి తాము కూడా పూటకోక కండువా కప్పు కొంటున్నామని వారికి లేని సిగ్గు మాకెందుకు అని ఓటర్లు ధైర్యంగా చెబుతున్నారు. ఏది ఏమైనా డిసెంబర్ 3 తేదీన ఎన్నికల లెక్కింపులో అభ్యర్థుల భవిష్యత్ తేలుతుందని ఓటర్లు పేర్కొంటున్నారు. ఓటర్ల నాడీ పట్టడంలో ఈ సర్వేలు పనికిరావని, వారు నిర్ణయించుకున్న వారికి ఓటర్లు ఓటు వేస్తారని విశ్లేషకులు అంటున్నారు.

పేరుకు మాత్రమే.. పెద్దాస్పత్రి

- కనీస సౌకర్యాలు కరువు
- పూర్తిస్థాయిలో అందని వైద్యసేవలు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- పట్టించుకోని అధికారులు
- శిథిలావస్థలో ఆస్పత్రి భవనం
- ఎమర్జెన్సీ,కాన్పులకు వనపర్తికి రెఫర్

రేవల్లి : వనపర్తి జిల్లా కేంద్రంలోని రేవల్లి మండలంలోని ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి కేవలం పేరుకు మాత్రమే జిల్లా ఆసుపత్రి.అక్కడ అడుగుఅడుగున సమస్యలు తాండవిస్తున్నాయి. ఎన్నిసార్లు సమస్యలపై ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడంతో సమస్యలు, ఇబ్బందులతో రోగులు సహాజీవనం చేస్తున్న పరిస్థితి. ఎమర్జెన్సీ కేసులు వస్తే పట్టించుకునే నాధుడే కరువయ్యారు. చుట్టూపక్కల గ్రామాల ప్రజలు అత్యవసర వైద్యం కోసం ఈ ఆస్పత్రిలో డాక్టర్ ఉండరని దూరం ప్రాంతాలకు వెళ్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న సందర్భాలు లేకపోలేదు. అటెండర్లు. సాధారణ సమస్యలకు తోడు,



ప్రభుత్వ ఆసుపత్రిలో తాగేందుకు గుక్కెడు తాగునీరు దొరకని పరిస్థితి. ఆస్పత్రికి రోజుకు దాదాపుగా 30 నుంచి 100 మంది దాకా అడ్మిట్ పొందుతుంటారు. అరగంట పైగా క్యూ లైన్ లో నిలబడితే ఒక్క వాటర్ బాటిల్ దొరికితే అదే (పది వేలు) అన్నట్లుగా ప్ర భుత్వ ఆసుపత్రిలో సమస్యలు వెక్కిరిస్తున్నాయి. పేషంట్ల వెంట వచ్చే కుటుంబ సభ్యుల కోసం హాస్పిటల్‌లో ఉన్న వెయిటింగ్ రూమ్ లో దాదాపు 200 పైగా గబ్బిలాలు తలకిందులుగా మా రూమ్‌లో వేలాడుతూ మనం గమనించవచ్చు.

శిథిలావస్థకు చేరిన ఆస్పత్రి..

1999లో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాణాలు కాపాడాల్సిన ఆసుపత్రి ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రి శిథిలవస్థకు చేరి గోడలు, పై కప్పు పెచ్చులూడిపడుతుండడంతో తాము బిక్కు బిక్కుమని కాలం గడుపుతున్నామని వైద్య సిబ్బంది సైతం ఆందోళన చెందుతున్నారు, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక అటు సిబ్బంది, ఇటు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్నేళ్లుగా మరుమతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రిని చూసి అక్కడికి వచ్చే రోగులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సౌకర్యాలు కరువు..



గర్భిణులు , బాలింతలకు వైద్య పరీక్షలు చేసేందుకు కూడా గదులు లేని పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా ప్రసవం జరిగిన తర్వాత తలీ, బిడ్డను క్షేమంగా ఉంచే పరిస్థితి లేదు. వారి కోసం ఉన్న లేబర్ రూమ్ కూడా అధ్వానంగా మారింది. కాన్పుకు అంటే వనపర్తి ఆసుపత్రికి రెఫర్ చేయడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకుందామని వెళితే డాక్టర్లు ఉండరు, ఒక సందర్భంలో అక్కడ ఉన్న సిస్టర్లు పురుడు పోస్తే ఆ తర్వాత వచ్చిన సమస్యలకు బాధ్యులు అన్న ప్రశ్నలకు సమాధానం ఉండదని సమాధానం ఇస్తున్నారు. అత్యవసరమైనసమయంలో చేయాల్సిన చికిత్సలకు అవస రమైన పరికరాలు అందు బాటులో లేకపో వడంతో ఎమర్జెన్సీగా బయటికి పోవడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

సమయపాలన పాటించని సిబ్బంది..

ఉదయం 8 నుంచి 11 దాటిన, టైం కి రాని డాక్టర్ మధ్యాహ్నం మూడు,4 గంటలకే వెళ్లిపోతున్నారని స్థానికులు, పేషెంట్లు చెబుతున్నారు. అసలు ఆసుపత్రిలో రోగులు కనీసం చెప్పేది పట్టించుకోరని, మీరు మాకు చెబుతారా మాకు తెలుసు ఏం చేయాలో మీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. మేము చేయాల్సింది చేస్తాం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. మా దగ్గర ఇంతే, మీరు పై డాక్టర్లతో చెప్పిన సూపరింటెండెంట్ రాజ్ కుమార్ కి చెప్పిన మేము చేసేదే ఫైనల్ అంటూ.. సగటు రోగి పట్ల అసభ్య పదజాలంతో తిట్టడం, బాధ్యతారాహితంగా ప్రవర్తించడం కొసమెరుపు.



రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించడం, వాడు, వీడు అని సంబోధించడం పరిపాటిగా మారింది. సమస్యలు వచ్చాయని రోగి అంటున్న అలాగే ఉంటుంది అంటూ చెప్పిన సమాధానం, ప్రాణాలకు డాక్టర్ వెల కట్టిన తీరు, బాధ్యత రాహితం సిబ్బంది ప్రవర్తనతో విస్మయం కలిగిస్తుందని రోగులు పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించాలి..

రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రిపై పూర్తి విచారణ జరపాలని, రోగుల సమస్యలు గాలికి వదిలేసి డబ్బుల కోసం కక్కుర్తి పడుతున్నారని పలువురి అభిప్రాయం . మందులు అందుబాటులో లేకపోవడం. మార్చరీలు ఉన్న.. పోస్టుమార్టం చేయకపోవడం. డాక్టర్లు సరిగా ఉండకపోవడం. 30 పడుక గదిలలో రోగుల పట్ల ఫ్యాన్లు పనిచేయకపోవడం. సిస్టర్లు ఆస్పత్రికి సమయపాలన పాటించకపోవడం. సిస్టర్లు రోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం. సూపర్డెంట్ అమావాస్యానికి, పున్నానికి వస్తాడని ఆరోపణాలు. రోగులకు రోగుల వెంట వచ్చిన వారికి తాగడానికి చుక్క నీళ్ల లేకపోవడం. హాస్పిటల్ చుట్టూ పరిశుభ్రత పాటించకపోవడం. గర్భిణులకు సంబంధించి, స్కానింగ్ పరికరాలు ఉండకపోవడం. ఆస్పత్రి విస్తీర్ణంలో ఒక సీసీ కెమెరా కూడా పనిచేయకపోవడం గమనార్హం. ఆస్పత్రిలో అడ్మిట్ అయిన వారికి సరైన అల్పాహారం పెట్టకపోవడం. ఇన్ని సమ స్యలతో ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలతో కొట్టుమిట్టు కుం టుంది. ఇంత జరుగుతున్న చీమ కుట్టనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం పట్ల అనుమానాలు దారితీస్తుంది. ఆస్పత్రిలో జరుగుతున్న సంఘటనలు చూసి అసలేం జరుగుతుంది పట్టించుకునే వారే లేరా, మేము ఆడిందే ఆట, పాడిందే పాట అన్న విధంగా ఉంది రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రి తీరు. అధికా రులు చోద్యం చూస్తున్నారా, లేక ఆసుపత్రి వచ్చే నిధులలో కాజేసే వాట వారికి కూడా అందుతుందా అనే అనుమానం కలుగుతుంది. ఆసుపత్రికి పోవాలంటే మండల ప్రజలు జంకుతున్న పరిస్థితి.

వసతులులేని పోస్టుమార్టం గది..

ఇక్కడ పోస్టుమార్టం గది ఉంది కానీ ఏం లాభం, అందులో సరైన వసతులు లేవు. ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి మృతదేహాన్ని వనపర్తి జిల్లా పెద్ద ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరంలో దాదాపు 20కి పైగా కేసులు వనపర్తి పెద్ద ఆస్పత్రిలోనే పోస్టుమార్టం చేయడం జరిగింది. మృతదేహం వెంట పోస్టుమార్టం కు వెళ్లిన వారు సమయంతో పాటు డబ్బు కూడా వృథా అవుతుందని, తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి అయినా ఈ విషయంపై సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి పోస్టుమార్టంకు సంబంధించిన సరైన వసతులు ప్రభుత్వం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆస్పత్రిలో అన్నీ ఉన్నా లేనట్టే..

ఆస్పత్రికి సూపరింటెండెంట్ ఉన్నా.. కనిపించరు. 12 మంది డాక్టర్లు సిస్టర్లు ఉన్నారు కానీ ఇందులో 8 మంది కనిపిస్తారు. డాక్టర్లు టైం కి వస్తారు, కానీ కనిపించారు. రోగులపట్ల అన్ని రకాల వ్యాధులకు మందులు ఉన్నాయి, కానీ రోగులకు మెడిసిన్ అందవు. హాస్పిటల్ లో మూడు పూటలా " అల్పాహారం " రోగులకు పెట్టడానికి వంట మాస్టర్లు ఉంటారు. కానీ రోగులకు పెట్టారు. రోగుల పడక గదులలో ఫ్యాన్లు ఉంటాయి, కానీ పనిచేయవు. ఇలా ఎన్ని సమస్యలు ఉన్నా పట్టించుకోని అధికారులు, ఒకసారి ఈ హాస్పిటల్ కి ఈ మధ్య మూడు సంవత్సరాల కాలంలో కలెక్టర్ రాలేదు, ఒక ఎమ్మెల్యే రాలేదు, ఒక రాజకీయ నాయకుడు రాలేదు. ఇక్కడ హాస్పిటల్ ఉంది కానీ కనిపించదు కదా, అందుకే రారేమో. చివరికి అంతా ఊహలోనే వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వ ఆస్పత్రి దిగజారిందని రోగులు వాపోతున్నారు.

సూపరింటెండెంట్ వివరణ..

ఆస్పత్రిలోని సమస్యలపై సూపరింటెండెంట్‌ను వివరణ కోరుగా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలో పరిష్కరిస్తాం. డాక్టర్లు సమయపాలన పాటించడంలేదన్న విషయంపై డాక్టర్లు సమయపాలన పాటించకపోతే తన దృష్టికి తీసుకురావాలని సమాధానం ఇచ్చారు.

అధికారులు స్పందించాలి..



ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై సూపరి ంటెండెంట్, సిబ్బంది దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోండంలేదు. హాస్పిటల్‌లో నీళ్లు పెట్టడ ంలేదని. పడక గదులలో ఫ్యాన్లు తిరగడంలేదని విన్నవించిన పట్టించుకోవడంలేదు. జిల్లా అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు స్పందించాలి. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

- అబ్బాస్, ఆటో డ్రైవర్

బీఆర్ఎస్ అభ్యర్థికి పరాజయం తప్పదు..

- ఎన్నికల హామీలు విస్మరించారు
- జైపాల్ యాదవ్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ - కల్వకుర్తి

ఈ అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు ఘోర పరాజయం తప్పదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని, వారికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన శుక్రవారం మరోసారి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నుంచి మొదలైన ర్యాలీ గచ్చుబావి, కూరగాయల మార్కెట్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, హైదరాబాద్ చౌరస్తా మీదుగా ర్యాలీ మహబూబ్ నగర్ చౌరస్తాకు చేరుకుంది. ఈ ర్యాలీలో దాదాపు 20 వేలకు పైగానే పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కల్వకుర్తి పట్టణం మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. పట్టణంలో ఎక్కడ చూసినా పార్టీ కార్యకర్తలే కనిపించారు. ర్యాలీ అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈసారి ఇక్కడ భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నూటికి నూరు శాతం అధికారంలోకి వస్తుందని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కేవలం పథకాలను నమ్ముకొని రాజకీయం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. అధికార పార్టీ నాయకులు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని జిల్లా స్థాయిలో ఉండే ఎమ్మెల్సీ పదవిని వదులుకొని సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేగా నిలబడడం జరిగిందని అన్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎమ్మెల్సీగా కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.10 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కొంతమంది నాయకులు అత్యుత్సా హంతో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని ఎన్నికల తర్వాత వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు..

శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500 చెల్లిస్తామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 500 కే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని, రెండు లక్షల రైతు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని చెప్పారు. 10 సంవత్సరాలుగా కేసీఆర్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యులు వంశీచంద్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, సంజీవ్ యాదవ్, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గులాబీమయమైన యన్మన్ బెట్ల



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం యన్మన్ బెట్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాధ నాగరాజుతో పాటు 250మంది నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ ఇంఛార్జి, ఎంపి పోతుగంటి రాములు, డాక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి విచ్చేసిన బీరం హర్షవర్ధన్ రెడ్డికి విజయోత్సవ ర్యాలీని తలపించేలా యన్మన్ బెట్ల గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాయకులు ఏళ్లకు ఏళ్లు కొల్లాపూర్‌ను పరిపాలించినప్పటికీ కొల్లాపూర్‌ను అభివృద్ధి చేయకుండా వారి స్వార్థ ప్రయోజనాలే పరమవధిగా పని చేశారన్నారు. అలాంటి స్వార్థ నాయకులను, దోపిడీదారులను, కబ్జా కోరులను, బ్యాంక్ దొంగలను కొల్లాపూర్ ప్రాంతం నుండి తరిమి కొట్టాలన్నారు. మీ ఓటుతో వారికి దిమ్మ తిరిగేలా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీరం

నవతెలంగాణ-కొల్లాపూర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీరం హర్షవర్ధన్ రెడ్డి నామినేషన్ వేశారు. దీంతో కొల్లాపూర్ పురవీధులు జనసంద్రంగా మారాయి. జనజాతరను తలపించిన నామినేషన్ ర్యాలీ. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఎంపి.పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రాంరెడ్డి బీఆర్ఎస్ నాయకులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, గౌరారం వెంకట్ రెడ్డి రంగినేని అభిలాష్ రావు, డాక్టర్ కురువ విజయ్ కుమార్ కొల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం బీరం హర్షవర్ధన్ రెడ్డి నామినేషన్ వేశారు. భారత రాజ్యాంగ



నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల కోలాహలం మధ్య కొల్లాపూర్ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించిన బీరం హర్షవర్ధన్ రెడ్డి మీ అభిమానం ఎల్లప్పుడూ నాపై ఇలాగే ఉండాలన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని, కొల్లాపూర్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు అధ్యక్షులు, మండల అధ్యక్షులు, రైతుబంధు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



మర్రి జనార్ధన్ రెడ్డి నామినేషన్‌కు బైక్ ర్యాలీ

తాడూర్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మరి జనార్దన్ రెడ్డి నామినేషన్‌కు తాడూరు మండల కేంద్రం నుండి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారు రమేష్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. తాడూరు నుంచి ఎండబెట్ల మీదగా జిల్లా కేంద్రా నికి నాగర్‌కర్నూల్‌కి చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రి జనార్దన్‌రెడ్డి నామినేషన్‌కు అధిక సంఖ్యలో బైకులతో జిల్లా కేంద్రానికి చేరుకొని మర్రి జనార్దన్‌రెడ్డికి మద్దతుగా యువత మీ వెంటనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలకృష్ణ, యారా మల్లేష్, కోళ్ల రమేష్, చింత సత్తిరాజు, పరశురాములు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ఉప్పునుంతల : మండలంలోని దేవవారికుంట గ్రామంలో మండల ఎస్టిసెల్ అధ్యక్షులు రాందాస్ తల్లి అనారోగ్యంతో చనిపోయింది. కేంద్రంలో వార్డ్ మెంబర్ బర్ల భాస్కర్ తండ్రి మరణించారు. గట్టుకాడిపల్లి గ్రామంలో చల్లా కృష్ణారెడ్డి అనారోగ్యంతో గురువారం మరణించారు. విషయం తెలుసుకొన అమ్రాబాద్ మండల జడ్పీటీసీ, సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ చిక్కుడు అనురాధ వారి నివాసనికి వెళ్లి మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఎంపీపీ అరుణ నర్సింహా రెడ్డి, ఉప్పునుంతల సర్పంచ్ సరిత రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఇంచార్జ్ శేఖర్ గౌడ్, వార్డ్ మెంబెర్ భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

ఉప్పునుంతల : మండలంలోని వెల్టూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ ఎన్నికల ఇంటింటా ప్రచారం నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక నేత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారికి మద్దతుగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఎన్నికల ప్రధాన హామీలను, ఆరు గ్యారెంటీ పథకలకు సంబంధించిన విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గుండెమోని శ్రీశైలం, సంగీ ప్రహ్లాద్, గుద్దటి రాజమౌళి, నాగిరెడ్డి, ఎండీ ఇమ్రాన్, దర్గయ్య, యటా స్వామీ, అనిల్ యాదవ్, బీ.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

రెంట్ బిల్లు మోత



- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

కోడేరు : మండల కేంద్రానికి చెందిన కురువ ఒగ్గు పర్వతాలు కోడలు ఒగ్గు చైతన్య పేర సర్వీస్ కనెక్షన్ నెంబర్ ఉన్న కరెంటు బిల్లు 83,760 వచ్చింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇది పరమ నిదర్శనం. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి లబ్ధిదారులకు సరైన కరెంటు బిల్లు రిసిప్టులను అందజేయాలని కోరారు.

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్సే

తెలకపల్లి : రాష్ట్రంలో రాబోయేది, ప్రజలు కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ పోయినా ప్రజలు మంగళహారలతో హారతులతో, డప్పులతో ఘనంగా స్వాగతం పలుకుతున్నారన్నా రు. గతంలో ఉన్న ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకులను, కార్యకర్తలను భయభ్రాం తులకు గురిచేసి మళ్లీ తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారని ఎంత చేసిన ప్రజల హృదయాలలో కాంగ్రెస్ ఉంటుందన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంతోనే బీదలకు సంక్షేమం

- ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

నవతెలంగాణ-వెల్దండ

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటుతోనే బీదలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జోగయ్య కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేసిన పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతుందన్నారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కితేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఓటర్లు మాత్రం బీఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్ జెండాను ఎగుర వేయడంతో పాటు రాష్ట్రంలో కేసీఆర్ మరోసారి హ్యాట్రిక్ కొట్టడం కాయమన్నారు. ప్రజలెవరు ప్రతిపక్ష పార్టీల మాటలను నమ్మకుండా కేసీఆర్‌కు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, మండల టిఆర్ఎస్ నాయకులు పుట్టా రామిరెడ్డి, ఉప సర్పంచ్ నిరంజన్, దేవేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అనిచిత వ్యాఖ్యలు సరికాదు



వంగూరు : ఎమ్మెల్యే స్థాయిలో అణిచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని సర్పంచ్ ఎల్లేటి సరిత జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని స్థానిక ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా నర్సంపల్లి, సర్వారెడ్డిపల్లి గ్రామాలలో పర్యటిస్తుండగా గ్రామస్తులు ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించగా నన్నే ప్రశ్నిస్తారా అంటూ అహంకార ధోరణిలో ఎమ్మెల్యే స్థాయిని మరచి ఇష్టానుసారంగా బండ బూతులు ఆ కొడుకులని పోలీస్ స్టేషన్‌కి పంపించండంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీడియోలు కూడా ఉన్నాయని పెన్‌డ్రైవ్ చేసి స్థానిక ఎస్సై కురుమూర్తికి ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని పిటీషన్ పత్రాన్ని అందజేశారు. సర్వరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేస్తే సర్పంచి కాంగ్రెస్ వారికి పేరు వస్తదని, అభివృద్ధి చేయ కుండా లేని పోనీ అబండారాలు మోపి అగ్రకులాల వారి చేతుల్లో కీలుబొమ్మలాగా ఉన్నావని హేళన చేయడం ఎంతవరకు సమం జసమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్ రావు, గ్రామ అధ్యక్షులు మబ్బు అంజయ్య, జనార్దన్, బద్యా నాయక్, ఖయ్యూం, శివశంకర్, గపూర్, మధుకర్ రెడ్డి, వెంకట్, శివ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-వంగూరు

బీఆర్ఎస్ విధి విధానాలు నచ్చక మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నుంచి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల పేరుతో ప్రజల బతుకులు ఆగం చేసిందంటే కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వాని దేనిని చెప్పాలన్నారు. దళిత బంధు, బీసీ బందు, కేజీ టు పీజీ బందు, నిరుద్యోగ భృతి బంధు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని బందులే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి వరగపెట్టింది ఏమీ లేదన్నారు. ఆరు గ్యారెంటీలపై ఆగాను కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ముత్యాల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ కృష్ణా రెడ్డి, మల్లేపల్లి గాల్‌రెడ్డి, గట్టు శ్రీనివాస్ గౌడ్, గట్టు కుర్మయ్య గౌడ్, గట్టు మోహన్ గౌడ్, పరమేష్ గౌడ్, బోయ రాములు, కావలి జంగయ్య, బోయ శ్రీరాములు, బోయ వెంకటేష్, బర్పటి కొండల్, గుడెం సాయి కిరణ్, పుట్ట రాములు, గుండెల సాయి, మల్లెపాకుల రాజు, కడారి రాఘవేందర్ యాదవ్ పాల్గొన్నారు.

వెల్దండ : మండల పరిధిలోని కుప్పగాండ్ల గ్రామ యువకులు బీఆర్ఎస్ నుండి శుక్రవారం వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన కొండల్ యాదవ్, బసవయ్య, శ్రీను, పర్వతాలు, గోపాల్ , వెంకటయ్యలకు వారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారకట్ల రమేష్, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీధర్ యాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి

ఊరుకొండ : మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు కుడుముల తిరుపతి రెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులుగా, ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు వంగ సంతోష్ రెడ్డిని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ ఉపాధ్యక్షులుగా నియమించి నందుకు కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మా నియమాకానికి కృషి చేసిన టీపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి, డిసిసి అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ, జడ్చర్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి జనుంపల్లి అనిరుద్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక మంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షులు దార జంగయ్య, ఊరుకొండ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, సేవాదళ్ మండల అధ్యక్షులు పోలే గణేష్, ముచ్చర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు వంగ సంతోష్ రెడ్డి, వెంకట్ నారాయణ, రఫిక్, దయాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన మూగ వెంకటేశ్వర్ల కుమారుడు భాష రెండు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ విషయం చింతలపల్లి జగదీశ్వర్ రావు తెలుపగా ఆయన ఆ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయాలనే ఆదేశాల మేరకు సర్పంచ్ నాగమ్మ చంద్రయ్య బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య, ఉపసర్పంచ్ మూగ శ్యామలమ్మ శివ , మండల్ కోఆప్షన్ మెంబెర్ ఎండీ రజాక్ వార్డ్ మెంబెర్ శాగాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వంగ సంతోష్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం

ఊరుకొండ : మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా వంగ సంతోష్‌రెడ్డి ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల టౌన్ ప్రెసిడెంట్ ఎండి.ఆరిఫ్, సేవాదళ్ మండల అధ్యక్షులు పోలే గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మ్యాకల యాదయ్య, కొమ్మగొని సంగప్ప గౌడ్, మ్యాకల శివకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పోలే ఆంజనేయులు, ఎండి.కాజా, ఆంజనేయులు, గుమ్మకొండ రామస్వామి, రాజు, ఆశీర్వాదం, నాగయ్య, బంగారయ్య, రమేష్, యాదయ్య, నరసింహ, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
వనపర్తి
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

ఎన్నికల ఏర్పాట్లు భేష్

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు ఉన్నాయని వనపర్తి పోలీస్ పరిశీలకులు రాజీవ్ మల్హోత్రా ప్రశంసించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి లో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరిరింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఇచ్చే ప్రకటనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైకల్ స్టాటిస్టికల్ టీం, సి.విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం వంటి అన్ని అంశాలు, రోజిస్టర్లు పరిశీలించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను అబ్జర్వర్‌కు వివరించారు. అన్ని ఏర్పాట్లు, రిజిస్టర్లు



పరిశీలించిన పోలీస్ పరిశీలకులు ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని రకాల నియంత్రణలు ఒకే చోట సమీకృత కంట్రోల్ రూం నుండి జరగటం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారామ్, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ తదితరులు అబ్జర్వర్ వెంట ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



వీపనగండ్ల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని శుక్రవారం ఎంపీపీ కమలేశ్వరరావుతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సిసి రోడ్లు, డ్రైనేజీలు, రోడ్లు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతులకు సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. మరొకసారి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్ రెడ్డికి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుమ్మకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, కర్ణాకర్ రెడ్డి, ఏటూరి కురుమయ్య, నారాయణరెడ్డి, రజాక్, శేఖర్, శ్రీను, పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన అమరచింత వాసి

ఆత్మకూరు : అమరచింత పట్టణానికి చెందిన ఎం.బాలకృష్ణ శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మయాంక్ మిట్టల్ నామినేషన్ సమర్పించడమైనది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో నిరుద్యోగులకు న్యాయం జరగలేదని, నిరుద్యోగ యువతకు ఉన్నత స్థానంలో చేరుకోవడానికి నా వంతు సహాయ సహకార మందిస్తానని కావున నిరుద్యోగులు తనకు సపోర్ట్ చేయాలని కోరారు.

ఎన్నికల సమయంలో పరిమితులను దాటోద్దు

మదనాపురం : ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలెవ్వరూ పరిమితులను దాటోద్దని ఎస్సై మురళి తెలిపారు. మదనాపురంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం మండల ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. యాభై వేలకు దాటి డబ్బులను తీసుకెళ్లోద్దన్నారు. అలా కానీ పక్షంలో తగిన రుజువులను సమర్పిస్తేనే అధికారులు అండగా ఉంటారన్నారు. ఇతరత్రా వారు భయ భ్రాంతులకు గురి చేసి ఓటు ప్రక్రియను పక్క దారికి మల్లిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కోడును ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా చట్ట ప్రకారం ఖచ్చితంగా చర్యలుంటాయన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరిస్తూ ఉండాలని సమాచారం ఏదైనా తెలుపవలసి వస్తే నేరుగా పోలీస్ అధికారులకు అందించాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామస్తులు ఉన్నారు.

రూ.73,500 నగదు పట్టివేత



వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని చెక్‌పోస్ట్ దగ్గర మదనాపురం మండలం అజ్వకోల్ గ్రామానికి చెందిన బి.రాజు అనే వ్యక్తి ఇలాంటి ఆధారాలు లేకుండా శుక్రవారం రూ.73,500 పెంట్లవెల్లికి తీసుకెళ్తుండగా ఎస్ఎస్‌టిటీం ఇంచార్జ్, అధికారి ఇంతియాజ్ బాబా, పోలీస్ సిబ్బంది పట్టుకొని వీపనగండ్ల ఎస్సై రవిప్రకాష్‌కు అప్పగించారు. ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు చూపలేదని దీంతో ఆ డబ్బును నాగర్‌కర్నూల్ ఎన్నికల అధికారికి పంపడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మునీశ్వర్ రెడ్డి, పోలీసులు మాసం, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తాం.. అండగా ఉంటాం..

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి నియోజకవర్గం, జిల్లా కేంద్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, మంచి పనులు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి నిరంజన్‌రెడ్డిని తామంతా ఆదరించి అండగా ఉంటామని ప్రజలు అన్నారు. వనపర్తి పట్టణంలోని 5వ వార్డు ఇందిరాకాలనీ, 20వ వార్డు గాంధీనగర్‌లలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి వచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రజల మనిషి అపూర్వ స్పందన లభించింది. "మంచి చేశారు.. మళ్లీ గెలిపిస్తాం" అని ప్రజలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు. ఒకసారి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వనపర్తిని రాష్ట్రంలోని అగ్రశ్రేణి నియోజకవర్గాల్లో నిలబెట్టానన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూయిస్తానన్నారు. సాగునీరు, ఉన్నత విద్యాసంస్థలు తీసుకువచ్చానని, వైద్యరంగాన్ని గణనీయంగా మెరుగుపరిచానన్నారు. ప్రతి గ్రామానికి, తండాకు రహదారులు తీసుకువచ్చానని చెప్పారు. నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుతో లోఓల్టేజీ వంటి కరంటు సమస్యలు లేకుండా చేశానన్నారు. సాగునీటి రాకతో వనపర్తి సస్యశ్యామలం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీవి కోతలు, బీఆర్ఎస్ పార్టీవి చేతలని చెప్పారు. నాలుగు దశాబ్దాలు అధికారం ఇస్తే తెలంగాణను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్షఅన్నారు. అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించాలని, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్



గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ సమన్వయ కర్త అరుణ్ ప్రకాష్, రాజకీయ శిక్షణ శిబిరాల కమిటీ మెంబర్ కోళ్ల వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నందిమల్ల శ్యామ్, స్థానిక వార్డు కౌన్సిలర్లు శాంతి రమేష్ నాయక్, పాకనాటి కృష్ణయ్య, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, నందిమల్ల అశోక్, నాయకులు ప్రేమ్ కుమార్ , కృష్ణ యాదవ్, బాలరాజు, గులాం ఖాదర్ , రమేష్, గోపాల్, శరవంద, ఎర్ర శ్రీను, కొమ్ము లక్ష్మీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి

నవతెలంగాణ-వీపనగండ్ల

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గురువారం రాత్రి కొల్లాపూర్ నియోజక వర్గ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో బలహీన వర్గాల వర్గాల అభివృద్ధి, పేదలకు, రైతులకు న్యాయం జరగాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొల్లాపూర్ లో ఎమ్మెల్యేగా గెలిచి మూడు నెలలకే అమ్ముడుపోయిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కావాలా, ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశ తత్వాన్ని వ్యతిరేకించి, పోరాడే జూపల్లి కృష్ణారావు కావాలా అని ప్రజలకు సూచించారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టి ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు 30 తారీఖున నిర్వహించే శాసనసభ ఎన్నికల్లో కొల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొల్లాపూర్ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తన హయాంలోనే కొల్లాపూర్ నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు,



గ్రామాలకు బీటీ రోడ్లు, రైతులకు సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు ఈ ఎన్నికల్లో తనను మరొకసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు . బొల్లారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ భర్త కృష్ణయ్య సంగినేనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు డాక్టర్ ముల్లు రవి సమక్షంలో ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో కండువాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జగదీశ్వరు లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకునమోని రాము యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇందాకంటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, సంగినేనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ విజయ భాస్కర్ రెడ్డి మండలనాయకులు సుదర్శన్ రెడ్డి ,రామ్ రెడ్డి, ధనుంజయుడు, చిన్నారెడ్డి, మీసాల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమ దిశగా ప్రభుత్వం



వనపర్తి : మైనార్టీలకు అండగా బీఆర్ ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మైనార్టీ సోదరులతో కలిసి మంత్రి, బి.అర్.ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని జామా మజీద్, మదర్సా మజీద్ దగ్గర ముస్లిం సోదరులను కలుసుకొని మరోసారి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అతిపెద్ద షాదిఖాన రూ 2.5కోట్లతో నిర్మించడం జరిగిందని, ఈద్గా కోసం రూ 30లక్షల నిధులు, మజీద్‌ల అభివృద్ధికోసం నిదులు కేటాయించారన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసం మరోసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మంత్రి వెంట జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మైనార్టీ నాయకులు గులాం ఖాదర్ ఖాన్, పాషా, అస్లాం, ఆరీఫు జోహెబు, సలీం, సయ్యద్, జమేల్, ఫజల్, నీలస్వామి ఉన్నారు.

నామినేషన్ వేసిన వాకిటి శ్రీహరి



ఆత్మకూరు : మండల పరిధిలోని నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాయాంక్ మిట్టల్‌కు నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిసిసి కలుగీత రాష్ట్ర చైర్మన్ కే.నాగరాజు గౌడ్, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, గొల్లపల్లి నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 115 నామినేషన్లు



కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లాలో మొత్తం 3 నియోజకవర్గాల్లో 115 నామినేషన్లు దాఖలు అయ్యాయని కలెక్టర్ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో చివరి రోజు శుక్రవారం 46 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయన తెలిపారు. చివరి రోజు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 22 నామినేషన్లు, అచ్చంపేటలో 14 నామినేషన్లు, కొల్లాపూర్‌లో 10 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో నేటి వరకు మొత్తం 47 నామినేషన్లు దాఖలు అయ్యాయని, కొల్లాపూర్ నియోజకవర్గంలో 33 నామినేషన్లు దాఖలు అయ్యాయని అచ్చంపేట నియోజకవర్గంలో 35 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లావ్యాప్తంగా మొత్తం 115 నామినేషన్లు దాఖలు అయ్యాయన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా తూడి మేఘారెడ్డి



వనపర్తి రూరల్ : వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తూడి మెగారెడ్డి మూడో సెట్టును ఎన్నికల అధికారికి సమర్పించి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి మాట్లాడుతూ ఇన్నేళ్ల పాలనలో అవినీతి జరిగిందని. ఆ అవినీతిని ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ను గెలిపిద్దామని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ 30ఏళ్లలో వనపర్తిలో మొన్నటి వరకు ఎటువంటి అవినీతి జరగలేదని రావుల చంద్రశేఖర్ రెడ్డి హయాంలో ఉన్నంతవరకు కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ మిగతా పార్టీలు అవినీతికి పాల్పడలేదని ఈ పది సంవత్సరాల కాలంలో వనపర్తిలో అవినీతి చోటు చేసుకున్నదన్నారు. ఈ ఐదేళ్లలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంపాదించుకున్న ఆస్తులు ప్రజలైన మీరు చెప్తారా నన్ను చెప్పమంటారని ఆయన ప్రశ్నించారు. నేడు దేవాలయాల స్థలాలు నది పారే స్థలాలు ఇందిరమ్మ స్థలాలను ఆక్రమించుకున్నారని బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు కూడా ఈయన సంపాదించిన అక్రమాసులను గురించి మాట్లాడాలని, ఇలాంటి గంజాయి మొక్కను కూకటి వేళ్ళతో పెకిలించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదని ఇంతవరకు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కేటీఆర్ ఒక సభలో కర్ణాటకలో కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కట్ అయిందని అబద్ధ ప్రచారం చేస్తున్నారని నిజాన్ని తెలుసుకోకుండా ఆయన ఇష్టారితో మాట్లాడుతున్నానని అక్కడి అధికారులతో మాట్లాడి తెలుసుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. ఎన్నికలు సమయంలో బీఆర్ఎస్ నాయకులు డబ్బులు మందుకు ప్రలోభాలకు గురి చేస్తారని నేడు ఒక ఎమ్మెల్యేకు కేసీఆర్ 40కోట్ల వరకు ఇస్తున్నారని అవి సరిపోకపోతే ఇంకా తీసుకోమని అంటున్నాడని ఆయన అన్నారు. అనంతరం తూడి మేకర్ రెడ్డి మాట్లాడుతూ నాకు కాంగ్రెస్ నుంచి టికెట్ ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి, చిన్నారెడ్డి, శివసేన రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను నమ్మి పార్టీ టికెట్ ఇచ్చినందుకు ఇంతకు ముందు పని చేసినటువంటి కరడు కట్టిన కాంగ్రెస్ వాదులకు నేను అండగా ఉంటానన్నారు. నన్ను నమ్మి వచ్చిన అందరికీ నేను న్యాయం చేస్తానని నేను అధికారంలోకి వస్తే ఏ ఒక్క అవినీతి లేకుండా చేస్తానని ఒకవేళ అవినీతి చేసినట్లయితే నన్ను నడిరోడ్డులు రాళ్లతో కొట్టాలని ఆయన అన్నారు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని అభివృద్ధి అని ఆ నాయకుడు అంటున్నాడని ఏం చేశారో చూపాలన్నారు. రైతులకు రుణమాఫీ కలిగించారా రేషన్ కార్డులు ఇచ్చారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారని కొత్తపేటలో 14 ఎకరాల భూమి, 120ఎకరాలకు చేరిందని మారమునగాళ్లలో 37 ఎకరాల భూమి 97 ఎకరాలకు ఎలా చేరిందని ఎక్కడ కాలి ప్రదేశం కనబడితే అక్కడ కబ్జాలకు గురి చేస్తున్నారన్నారు.

తూడుకుర్తి దొరలను నమ్మొద్దు : మాజీ మంత్రి నాగం

- దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి
- ఆరోసారీ కూచుకుళ్ల కుటుంబం ఓటమి ఖాయం

నవతెలంగాణ-కందనూలు

తూడుకుర్తి దొరలను నమ్మొద్దని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడి నాలుగున్నర నెలలు జైలులో ఉన్నా నాగర్‌కర్నూల్‌లో నగారా సమితి పెట్టి ఉద్యమం చేశాను. కాంగ్రెస్ పార్టీలో పారాచూట్ నాయకులకు టిక్కెట్లు ఇచ్చారు. పాపులారిటీ సర్వే చేశానన్న రేవంత్ మాటలు తప్పు రైతులు బాగుపడాలంటే కేసీఆర్ సీఎంగా ఉండాలి ప్రతి రైతు పొలానికి నీళ్ల ఇచ్చే బాధ్యత నేను, మర్రి చూసుకుంటాం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు లాంటి పథకాలన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ప్రజలకు అందాయి మూడోసారీ ఎమ్మెల్యేగా మర్రి విజయం ఖాయం మర్రి జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే సీఎం కేసీఆర్ సహకారంతో నాగర్‌కర్నూల్‌ను అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించాం నాగంతో కలిసి కందనూలును ఇంకా బాగుచేస్తాం మూడోసారి కూడా బీఆర్ఎస్‌ను, నన్ను గెలిపించాలి. రాబోయే కాలంలో మీ అందరికీ నేను అండగా ఉంటా స్థానికంగా ఉన్న వ్యక్తిగత విభేదాలను పట్టించుకో వద్దు ఇతరుల మాటలు నమ్మొద్దు కొందరు స్వార్థపరులు పార్టీలు మారుతున్నరు. మళ్ళీ గెలిచాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు, ఐటీ హబ్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేయిస్తాను దామోదర్ రెడ్డి ఇంట్లో తండ్రి, కొడుకులకు పదవులు అవసరమా ఈ ఎన్నికలు దేశ్ ముఖ్ దొరకు. పేదబిడ్డకు మధ్య జరుగుతున్న పోరాటం రైతులకు 24గంటల కరెంటు, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే, కందనూలు అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలంటే బీఆర్ఎస్ గెలవాలి. ఈనెల 19న నాగర్‌కర్నూల్‌కు సీఎం కేసీఆర్ వస్తున్నారు. నియోజక వర్గం నుంచి లక్షమంది పాల్గొనేలా నాయకులు, కార్యకర్తలు పని చేయాలి. నాగం అనుభవంతో ఎన్నికల్లో ముందుకు సాగుదాం నాయకులు అందరికీ అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. ఒక్క పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, నాయకులు నాగం నాగం శశిధర్ రెడ్డి, పాల్గొన్నారు.



విద్యసంస్థలు, రద్దీ ప్రదేశాల్లో షీ టీమ్స్‌తో నిఘా

- అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్

నవతెలంగాణ-కందనూలు



విద్యా సంస్థల వద్ద, రద్దీ ప్రదేశాలలో షీ టీమ్స్‌తో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు గురువారం అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657676 లేదా డయల్ 100కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు సైబర్ నేరాలకి 1930. మహిళలకు విద్యార్థులకు అండగ షీ టీమ్ సోషల్ మీడి యాల పోస్టులకు దూరంగా ఉండటం మంచిది. అక్టోబర్ నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీల ను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, ఈ నెలలో వచ్చిన పిర్యాదులు 11 వచ్చాయి. వాటిలో కౌన్సిలింగ్ 6, ఎఫ్ఐఆర్ 5, అవగాహన కార్యక్రమాలు 7 చేశామన్నారు. మొత్తం హాట్స్పాట్ 56 వాటిలో 37 విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో, కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారన్నారు. విద్యార్థినీలకు, మహిళలకు కళాశాల విద్య చాలా ముఖ్యమైనదని ఎవరు కూడా మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా మంచిగా చదువుకోవాలని ప్రతి ఒక్కరి రక్షణ గురించి షీటీమ్స్ పని చేస్తుందన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ వాట్సప్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని, మీకు తెలియకుండా షీ టీమ్ పోలీసులు విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్‌లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుందని తెలిపారు. షీ టీమ్స్ సిబ్బంది ప్రతిరోజు పాఠశాలను, కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాలికలకు షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవిటిజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

21న జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు

- డీఈఓ గోవిందరాజులు

నవతెలంగాణ-కందనూలు

దేశంలోని బాలల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించి సృజనాత్మకతను ప్రదర్శించడానికి శాస్త్రీయ పద్ధతుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషిచేసి సామర్థ్యం పెంచుకొని తద్వారా సమాజానికి ప్రయోజనం చేకూర్చేందుకు 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు ఈ నెల 21న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో నిర్వహించబడనని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న ఆరు నుండి పదవ తరగతి విద్యార్థుల నుండి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన అంశం : ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం ఉప అంశాలు. మీ పర్యావరణ వ్యవస్థ గురించి తెలుసుకో ఆరోగ్యం, పోషణ, సంక్షేమం పెంపొందించడం పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సామాజిక, సాంస్కృతిక పద్ధతులు స్వీయ విశ్వాసం కోసం పర్యావరణ వ్యవస్థ ఆధారత విధానం, పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సాంకేతికత ఆవిష్కరణ పైన తెలిపిన అంశాల నుండి ఏదేని ఒక అంశానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్ట్ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. ఈ ప్రాజెక్టు రిపోర్టు తయారీలో ఆరు నుండి పది తరగతుల విద్యార్థులలో ఇద్దరిని జట్టుగా చేసి ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయడంలో సైన్స్ ఉపాధ్యాయుడు సహకరించాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి(9989921105)ని సంప్రదించాని కోరారు.

దళితుల హక్కులు కాపాడాలి

- తెలంగాణ వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : రాజ్యాంగాన్ని కాపాడాలని దళితుల హక్కులు రక్షించాలని దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా రూరల్ మండలంలోని . శుక్రవారం అప్పయ్యపల్లి, మాచలపల్లి, రామచంద్రాపూర్, కోడూరు గ్రామాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని రాజ్యాంగ సవరణలు ఆపాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ కార్మిక దళిత వ్యతిరేక విధానాలకు మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మన జిల్లాలో ఉన్న దళితులు వ్యవసాయ కూలీలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సు అనంతరం 500 లా సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, సహాయ కార్యదర్శి భగవంతు, పాండు, కురుమూర్తి, ఖాదర్, వెంకట్ రాములు, చిన్న కురుమయ్య, అంజి, వెంకటస్వామి, పెద్ద కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మూగ అమ్మాయిని షీ టీం ద్వారా తల్లిదండ్రుల చెంతకు



కందనూలు : నారాయణపేట జిల్లా చిన్న జక్కిలేరు గ్రామానికి చెందిన ఒక మూగమ్మాయి జక్కి లేటు మణెమ్మ మన్యంకొండ టెంపుల్ నందు తప్పిపోయి నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని గుంత కోడూర్ గ్రామానికి చేరుకొని అనుమానాస్పదంగా తిరుగుతున్నదని ఈ విషయాన్ని తాడూరు పోలీసు వాళ్లకు తెలియగా సఖి సెంటర్‌కి అప్పగించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నాగర్‌కర్నూల్ జిల్లా షీ టీమ్ మెంబర్స్, తప్పిపోయిన మూగ అమ్మాయినీ తల్లిదండ్రులను అప్పగించారని నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ పనితీరు హర్షించదగినదని నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

రాష్ట్రస్థాయి రోల్ ప్లే పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు ద్వితీయ స్థానం

నవతెలంగాణ-కందనూలు



హైదరాబాదు లో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి రోల్ ప్లే పోటీలలో నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ పెద్దపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకం, నివారణ అనే అంశంపై ప్రదర్శననిచ్చి ద్వితీయ స్థానంలో నిలిచారు. శనివారం జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో ఆ విద్యార్థులను, వారికి సహకరించిన గై టీచర్ చాంద్‌పాషను ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చాంద్ పాషా, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాక్షస పాలన వద్దు రామారాజ్యం కావాలి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ నాయకులు వస్తే రాష్ట్రంలో రాక్షస పాలన వస్తుందని మనకు రామారాజ్యం వచ్చేలా బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని ఆయన నివాసంలో మాదాసి కురువ మాదారి కురువల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తులకు పెద్ద పీట వేయడం వలన నేడు వాళ్లు యజమానులుగా మారారన్నారు. అంబేద్కర్ ఆశయంలో భాగం గా ఆర్థిక సమానత్వం కోసం బీఆర్ ఎస్ పనిచేస్తుందని అందుకే బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కుల మత విభేదాలను సృష్టించి మనుషుల మధ్య అగాధాలను పెంచే వారికి ఓటు వేయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే వ్యవసాయేతర పేదలైన 93లక్షల మందికి బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మక్తల్ పట్టణానికి రెండు మెడికల్ కళాశాలలో వచ్చాయంటే బీఆర్ఎస్ పని ఎలా ఉందో మనకు అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చి మక్తల్‌లో ఎమ్మె ల్యేగా నన్ను గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని దీమా వ్యక్తం చేశారు. నేను మీకు అండగా ఉంటానని ఎల్లవేళలా మీ అభివృద్ధి కోసమే కృషి చేస్తానన్నారు. మా నాన్న చిట్టెం నర్సిరెడ్డి బాటలో పయనిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

